# కుల భోజనాలు వద్దు.. జన భోజనాలు చేద్దాం రండి

- డిసెంబర్ 1న జరిగే జన భోజనాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 20 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అక్రమ కేసులకు భయపడం...






- ఈ నెల 21,22 తేదీలలో ఖమ్మంలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన...
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పార్టీ తాతా మధుసూదన్ అధ్యక్షతన, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, జిల్లా నాయకులు గుండాల కృష్ణ, ఉప్పుల వెంకటరమణ, లీగల్ సెల్ జిల్లా నాయకులు బిచ్చాల తిరుమలరావు, తదితరులు హాజరయ్యారు. ఈనెల 21,22 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరిగే మాజీమంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా పార్టీ పిలుపునిచ్చింది. 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి జడ్పీ సెంటర్లోని మిగతా 2లో..

# ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

2



# జర్నలిస్టులకు నేటి హౌసింగ్ సొసైటీ సభ్యత్వం

- సొసైటీ పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవం ఎన్నిక
- ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు,కార్యదర్శిగా బొల్లం శ్రీనివాసరావు, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావు

2





# వ్యాపారస్తులు, కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం త్రీ టౌన్ వ్యాపార వర్గాల శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యదర్శికి వినతి

4

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

3



# కుల భోజనాలు వద్దు.. జన భోజనాలు చేద్దాం రండి

- **డిసెంబర్ 1న జరిగే జన భోజనాన్ని జయప్రదం చేయండి**
- **సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డిసెంబర్ 1న ఎస్ ఎఫ్ ఎస్ స్కూలు వెనక గల మలీదు జగన్ మామిడి తోటలో సకల జన భోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పిలుపు నిచ్చాది.మంగళవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు కాకి భాస్కర్, పార్టీ డివిజన కార్యదర్శి ఝాన్సీలు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కార్తీక మాసంలో కుల సమీక రణాలు ప్రోత్సహించేందుకు కుల భోజనాల సందడి




విపరీతంగా పెరిగిందని, పనిలో పాటలో సకల ఉత్పత్తిలో కలిసిమెలిసి ఉన్న ప్రజలు కార్తీక మాసంలో కులాల వారీగా భోజనాలు కార్యక్రమాలు చేయటం కులాన్ని మతాన్ని కూలిపోకుండా కాపాడటంలో భాగంగానే కొందరు ఇటువంటి భావాజాలని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ సాంస్కృతి లో భాగంగా మానవత్వం పరిమళించే మంచి మనసులతో కుల భోజనాలను వ్యతిరేకిస్తూ జన భోజనాలు చేద్దాం రండి అనే నినాదంతో సకల జన భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. వాన భోజనాల పేరిట జరిగే కులభోజనాలను బహిష్కరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.కుల పునాదుల మీద ఒక నీతిని గాని జాతిని కానీ నిర్మించలేమని అంబేద్కర్ అన్న మాటలను వారు గుర్తు చేశారు . ఆధిపత్య కులాల సమీకరణ అన్ని రంగాల్లో వాళ్ళ ఆధిపత్యాన్ని కొనసాగించటం కోసం జరుగుతుందని, ఉత్పత్తి కులాల సమీకరణ అగ్రకుల అధిపత్యాలను వ్యతిరేకించే స్ఫూర్తి లేకుండా జరుగుతున్నాయని వారి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బుద్ధి జీవులుగా మనుషులుగా ప్రజాస్వామిక వాదులుగా కుల భోజనాల్ని వ్యతిరేకిస్తూ, కుల నిర్మూలన చైతన్యం తో జన భోజనాల కార్యక్రమాల విస్తృతం గా పాల్గొనాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు జన భోజనాల కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకరించి భాగస్వామ్యం కావాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సిహెచ్ శిరోమణి, కొల్లేటి నాగేశ్వరరావు, కే శ్రీనివాస్, మంగతాయి,శోభ, లక్ష్మణ్, తేజ నాయక్, రాకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సిద్ధాంతం పేద ప్రజల సంక్షేమం





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1966 భారతదేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నుకోబడ్డారని నేటి వరకు కూడా మరో మహిళ ఆస్థానాన్ని చేపట్టలేదని గుర్తు చేశారు. స్త్రీశక్తిని తక్కువగా అంచనా వేసే ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా ఇంత పెద్ద దేశాన్ని, అంతమంది ప్రజల్ని తనకున్న తక్కువ అనుభవంతో ఎలా పరిపాలిస్తుందో అని ప్రపంచం మొత్తం గమనించింది అని . వారి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఆమె కొద్దీ కాలంలోనే తన సమర్థతను నిరూపించుకున్నారు. ప్రధాని పదవి స్వీకరించిన తర్వాత పాత పద్ధతులకు స్వస్తి చెప్పి కొత్త నవీన పద్ధతులకు స్వీకారం చుట్టి అత్యుత్తమ ఫలితాలను రాబట్టగలిగారు. గరీబీ హఠావో( పేదరికా న్ని తరిమికొడదాం )అనే నినాదంతో ప్రజలను చైతన్యపరిచి పేద,బడుగుల అభివృద్ధి కోసం పరితపించిన ఉక్కు మహిళ అని అన్నారు.ఇందిరాగాంధీ చివరికి దేశ కోసం తన ప్రాణాన్ని వదిలారని అలాంటి వారిని కచ్చితంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తపరపు సంగయ్య, కోట డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, బండారు నరసింహారావు, ఎర్రగుంట రమేష్, సురేష్ పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

- **నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియుశ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తదుపరి నగరం లోని పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూలి దేశ అభివృద్ధి కి ఆమె చేసిన సేవలను కొనియాడారు.



గరిభి హటావో నినాదం తో పేదరిక నిర్మూలనకు ఎంతో పాటు పడ్డారని గుర్తు చేశారు. పంచవర్ష ప్రణాళిక తో దేశ అభివృద్ధి కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేసి దేశ అభివృద్ధి ని పరుగులు పెట్టించారని అన్నారు. గొప్ప గొప్ప సంస్కరణలకు బీజం వేసి అందులోనూ విజయం సాధించారని తెలియజేసారు.దేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా, భారతదేశ ఐక్యతకు అలుపెరగని పోరాటం చేసి ఉక్కు మహిళ గా పేరు గావించి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన స్వయం సమృద్ధి సాధించడానికి పంచ వర్ష ప్రణాళిక లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఇందిరా గాంధీ గారి నీతి, నిజాయితీ, నిబద్ధతను గుర్తు చేసుకుంటూ పని చేయాలని, వారి బాటలో పయనించడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళులు



అని, కాంగ్రెస్ కార్యకర్తలు అందరు వారు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ , జిల్లా ఐఎన్ టీయూసీ, మహిళా, సేవాదళ్, కిసాన్, ఎస్సీ సెల్ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య ,సయ్యద్ గౌస్, మోక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య , కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, ఎండీ వై పాషాగారు,గజ్జి సూర్యనా రాయణ,నగర ఓబీసీ మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్ , షేక్ అబ్బాస్,నగర కాంగ్రెస్ నాయకులు , నూకారపు వేంకటేశ్వరరావు, వాసీమ్ భాయ్,సయ్యద్ మహమూద్, రజి భాయ్, వాసిం , బోజెడ్ల సత్యనా రాయణ , చల్లా ప్రతిభారెడ్డి, రంజా న్, జాని, బెజ్జం గంగాధర్ , ఇబ్రహీం, బడేమియా , రమణ , గాదర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మీ పాలనలో ఒక మాట ప్రతిపక్షంలో ఉండగా మరో మాటా

- **కేటిఆర్‌కు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిత్వాసితుల అధ్యక్షులు సూటి ప్రశ్న**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 19:** లగచర్ల ప్రాంతంలోని ,60,80,లక్షల విలువచేసే భూములను, రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం ఇవ్వ చూపటం అన్యాయం అంటున్న బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆవేదన నిజమైనదే అయితే తమ ప్రభుత్వ పాలనలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల భూములను,కేవలం 8లక్షల పరోహారమే పరిమితం చేసి, రైతుల గోడు వినటానికి,తెలుసుకోవటానికి ఏమాత్రం ప్రయత్ని ంచని, మీరు లగచర్ల రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారా..అని సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల అధ్యక్షులు కొమరం దామోదర రావు విమర్శి ంచారు. ఏజెన్సీ ప్రాంతా ల్లో రాజ్యాంగ పరిదికి విరుద్ధంగా,ప్రజలు కరోనా భయంలో ఉన్న సమయంలోనే గ్రామసభలు నిర్వహిం చడం,రైతులు మొర పెట్టుకున్నా,, ధర్నాలు చేసి జిల్లా కలెక్టర కీ ఎమ్ ఎల్ ఏ, ఎమ్ పి , మంత్రికీ, అప్పటి ఆర్థిక శాఖ మాత్యులు, శ్రీ హరీష్ రావుకి సీతమ్మ సాగర్ భూ నిర్వాసిత రైతులు మోరపెట్టుకున్నా ఏమాత్రం పట్టించుకోని మీరు అధికారం పోవటంతో, ప్రజాసమస్యలు గుర్తుకొస్తున్నా యా ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రతిపక్ష లో వున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మణుగూరు, అశ్వా పురం, చర్ల,, దుమ్ముగూడెం, పినపాక,,మండలాల భూములు కోల్పోయిన రైతులకు , ఎకరాకు 30లక్షలు ,గతంలో స్వాధీనం చేసుకున్న,,రెండవ సర్వేలో తీసుకోబోతున్న భూములకు, నష్టపరిహారం యిప్పించాలని విజ్ఞప్తి అయన చేశారు.

## కుల గణన సక్రమంగా జరగాలి: ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

అధికారులు బిసి ల కులగణను సక్రమం గా చేపట్టాలని సీనియర్ బి సి నాయకులు గుండాల కృష్ణ కోరారు. ఈమేరకు బీసీ కమీషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో కొంతమంది తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని,కుల గణన ను పూర్తి స్థాయిలో జరపాలని విజ్ఞప్తి చేశారు.బీసీ కులాల వారిని సమగ్ర సర్వే చేయించి వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు, కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించాలి

- **సిపిఎం త్రీ టౌన్ వ్యాపార వర్గాల శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యదర్శికి వినతి**

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**



వ్యవసాయ మార్కెట్లో వ్యాపారస్తుల లైసెన్సులను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పాత పద్ధతిలోనే రెన్యువల్ చేయాలని కోరుతూ ఈరోజు వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి కు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం వ్యాపార వర్గాల శాఖ బృందం మాట్లాడుతూ మార్కెట్ ఎగుమతి దిగుమతి వ్యాపారస్తుల లైసెన్స్ ని గతంలో ఐదు సంవత్సరాలు కి ఒకసారి రెన్యువల్ చేసేవారు కానీ ఇప్పుడు మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తున్నారని వారు తెలిపారు దీనివలన వారు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి వారు తెలియజేశారు తక్షణమే ఈ సమస్య పరిష్కరించి వ్యాపారస్తులకు న్యాయం చేయాలని వారు తెలిపారు అదేవిధంగా యార్డ్ లోపల స్వీపర్సు హమాలీలు అందరూ డ్రెస్ కోడ్ ధరించేలా చూడగలరని దీనివల్ల బయట వ్యక్తులు వచ్చి సరుకు అపహరణకు గురి కాకుండా ఉంటుందని డ్రెస్ కోడ్ వల్ల సరుకు దొంగలించే వారిని గుర్తించు వచ్చు నాని అలాగే సీజన్లో యాడ్ లోపలికి బయట వ్యక్తులు ఎవరు రాకుండా చర్యలు తీసుకొనగలరని కోరినారు గతంలో యార్డులో హమాలీలు స్వీపర్సు ట్రాలీ కార్మికులు మరియు దడవాయులు భోజనం చేయుటకు భోజనశాల ఉండేదని ఇప్పుడు అవి లేకపోవటం చేత కార్మికులు భోజనం చేయుటకు ఇబ్బంది పడుతున్నారని కావున భోజనశాల ఏర్పాటు చేయాలని కోరారు రైతులకు ఐదు రూపాయల భోజనం పథకం యార్డులో ఏర్పాటు చేయాలని కోరినారు మరియు రైతులకు విశ్రాంతిభవనము వైద్య సదుపాయము ఏర్పాటు చేయాలని కోరినారు. సీసీఐ వారు రైతు పండించిన పత్తి కొనుగోలను వ్యవసాయ మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుల ద్వారా కొనుగోలు చేయాలని దీని ద్వారా తక్కువ క్వింటాలు తెచ్చిన రైతులకు లాభం చేపడుతుందని మరియు చిన్న కారు రైతులకు అమ్మిన సరుకు వెంటనే డబ్బులు అందుతాయని కావున ఇవి దృష్టిలో ఉంచుకొని కమిషన్ వ్యాపారస్తుల ద్వారానే సిసిఐ పత్తి కొనుగోళ్లు జరగాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వర్గాల శాఖ సభ్యులు బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, సోమారపు సుధీర్ కుమార్, పోతురాజు జార్జి, బండ్లమూడి వెంకటేశ్వరరావు, పగడాల మోహన్ రావు, ఉట్ల వెంకటేశ్వరరావు, బొగ్గరపు నాగేశ్వరరావు, పత్తిపాక వెంకట రాములు, ఇటికల ఈశ్వర్, అంకతి ప్రసాద్, యాలాద్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 19** : దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లక్ష్మి నగరం ఆ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు ఇందిరాగాంధీ అన్నారు దేశ సమైక్యతకై దేశ సమగ్రతకై వీరోచితంగా పోరాడిన ధీరవనిత భారతదేశపు తొలిమహిళా ప్రధానమంత్రి. భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ అని కొనియాడారు. అనంతరం దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంక శ్రీనివాసరావు( అబ్బులు) పార్టీ సీనియర్ నాయకులు స్వామి కెల్లాశేఖర్ గడ్డం బాలాజీ సేవాదళ్ డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణా రెడ్డి, జనగాం రాజేష్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్దే తుమ్మల ధ్యేయం:మేయర్ నీరజ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.ప్రజా సమస్యలన్నింటిని ప్రజా సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు సుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. 30,31,32, 33,34,35,36,46,48 డివిజన్లో కళ్యాణ్ లక్ష్మి చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మేయర్ నీరజ పంపిణీ చేశారు. తుమ్మల హైదరాబాదులో పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని మేయర్ నీరజ వివరించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మరియు కాంగ్రెస్ ప్రముఖులు కల్వకుంట గోపాల్ బాణాల లక్ష్మణ్ దేవత శంకర్ నాయక్, నున్న మాధవరావు బెడదమ్ సత్యనారాయణ, బొమ్మ ఉదయ్ అరేపల్లి శివ, వాసంశెట్టి భరత్, కరణం ప్రసాద్, హుస్సేన్, మంగ, ఉపేందర్ లక్కీ స్వామి రమేష్ గౌడ్ సూర్య ఆంజనేయులు గారు తోళ్ల రాకేష్ చంద్ర శ్రీశైలం ముద్దు కృష్ణ అప్పల రవి టి రాంబాబు ,సాదే శంకర్, తురక వీరభద్రమ్, పిడుగు మల్లికార్జున్, పిడుగు ఉపేందర్ నల్లపు శ్రీనివాసరావు, జిట్టబోయిన వీరభద్రం అంకతి రమేష్ ఎస్.కె నవాబ్ బి సైదులు, బాలిన్ శ్రీనివాస్ బొమ్మ శీను పండు స్వామి గూడెపు నాగరాజు తుపాకుల నాగేశ్వరావు ఎస్.కె రజ్జి శ్రీదేవికాటం కొమరయ్య దేవర వెంకన్న గుడిపల్లి కిషన్ తుపాకుల మధు ఏమ్మ రామ కృష్ణ రేగురవిందర్ గోనెల రవి శంకర్ బోజెడ్ల సత్యనారాయణ, సింగం అంజయ్య సాయి కిరణ్ రవి తదుర్లు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉన్నత విద్యకు పేదరికం సమస్యగా మారిన నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన గుర్రం వర్షిత కుటుంబం ఫీజులు చెల్లించలేని స్ధితిలో ట్రస్ట్ ను ఆశ్రయించారు. పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూతగా ఇరవై వేల రూపాయలు చెక్కు,జ్ఞాపిక ను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య విద్యార్థిని వర్షిత కు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనుదారుల సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, విద్యార్థిని తల్లి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థినులు విద్యలో రాణించాలి

**లయన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**




మాజీ రాష్ట్రపతి దివంగత మౌలానా అబ్దుల్ కలాం( అక్టోబర్ 15), మాజీ ప్రధానమంత్రి దివంగత నేత పండిట్ జవహర్లాల్ నెహ్రూ( నవంబర్ 14), మాజీ ప్రధానమంత్రి దివంగత నేత ఇందిరా గాంధీ( నవంబర్ 19), జన్మదినాలు సందర్భంగా, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన వారికి గురువారం స్థానిక కమాన్ బజార్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, మాజీ రాష్ట్రపతి దివంగత నేత మౌలానా అబ్దుల్ కలాంల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్ డాక్టర్ డి పి సి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వర రావు దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, డాక్టర్ ఖలీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ లక్ష్మి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కార్తీక మాసం మంగళవారం స్వామివారి జన్మ నక్షత్రం , ఆరుద్ర నక్షత్రం రోజు మమతా రోడ్ లోని శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దీపోత్సవం జరిగింది . స్వామివారి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఆకాశదీపం వెలిగించిన తర్వాత స్వామివారికి అభిషేకం , స్వామి అమ్మవారి పూజ అనంతరం ఓంకారం త్రిశూలం స్వస్తిక్ రూపాల్లో ముగ్గులు వేసి ఆ ముగ్గుల మధ్యలో దీపాల అలంకరణ చేయడం జరిగింది . ఈ ఉత్సవం లో ఆలయం భక్త బృందం , విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు , భక్త బృందాలు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం శోభోభిపెతంగా జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనాల రామ కృష్ణ , కోశాధికారి పసుమర్తి రవి , మహిళా అధ్యక్షులు కోనకంచి నాగ మణి , అరుణ , సామినేని శ్రీనివాస్ , రాణి ,కూచిపూడి లక్ష్మి నారాయణ , భానుమతి కృష్ణ ప్రియ , పరిషత్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 27, 28 సిపిఎం జిల్లా కమిటి సమావేశాలు

- **ఘనంగా జరిగిన శాఖా, మండల మహాసభలు**
- **డిసెంబర్ 18, 19 తేదీలలో సత్తుపల్లిలో జిల్లా మహాసభలు**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ నెల 27, 28 తేదీలలో ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగే జిల్లా కార్యదర్శివర్గం, జిల్లా కమిటి సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పి.సుదర్శన్‌రావులు హాజరవుతారని తెలిపారు. పార్టీ శాఖా మహాసభలు సెప్టెంబర్ నెలలో, మండల మహాసభలు అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించుకొని ఈ మహాసభల్లో కొత్తగా మండల కార్యదర్శులుగా యువకులు ఎన్నికయ్యారని తెలిపారు. డివిజన్ మహాసభలు డిసెంబర్ నెల మొదటి వారంలో జరుగుతాయని, జిల్లా మహాసభ డిసెంబర్ 18, 19 తేదీల్లో సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తన ప్రకటనలో కోరారు. ఈ మహాసభల్లో ఈ మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన అనేక పోరాటాలు, ఆందోళనలు, పార్టీ నిర్మాణంపైన చర్చలు జరుగుతాయని, భవిష్యత్‌లో రాబోయే 3 సం.లలో పార్టీ బలోపేతానికి మహాసభల్లో రాజకీయ నిర్మాణ కర్తవ్యాలను తీసుకోనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నెలలో జరిగే పార్టీ డివిజన్ మహాసభలను, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో ముందుకు..

- **పిలుపునిచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర నేత మద్దినేని స్వర్ణ కుమారి**
- **ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉక్కు మహిళ జయంతి వేడుకలు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి అందించిన సంక్షేమ పాలన స్ఫూర్తి తో తెలంగాణలో ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ రాష్ట్ర నేత మద్దినేని స్వర్ణకుమారి అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల



చంద్రశేఖర్ తో కలిసి ఉక్కు మహిళ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి స్వర్ణకుమారి మాట్లాడుతూ.. గరీబీ హటావో (పేదరికాన్ని పారదోలుదాం ) అంటూ.. అట్టడుగు వర్గాలు, సామాన్యుల సంక్షేమానికి ప్రధానిగా పెద్దపీట వేశారని తెలిపారు. బ్యాంకుల జాతీయ కరణ, 20 సూత్రాల కార్యక్రమం, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి వేసిన బాటలు, అమలు చేసిన సంస్కరణలతో దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని చెప్పారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. ఉభయ జిల్లాల అభివృద్ధికి.. మంత్రులు పొంగులేటి, భట్టి, తుమ్మల నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యస్థాపనకు అంతా కృషి చేద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యం బాబు, నాయకులు ఇమామ్ బాయ్, కృష్ణారెడ్డి, ప్రతిభా రెడ్డి, విప్లవ కుమార్, శ్రీకళా రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సహచర సభ్యులతో ఢిల్లీలో పర్యటించిన ఎంపీ వద్దిరాజు

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావులు పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్‌కు లగచర్ల బాధితుల పక్షాన వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణలోనివికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల పరిసర గ్రామాలు, గిరిజన తండాలలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా కూడా ప్రభుత్వం బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటున్నదని సోమవారం కమిషన్స్ కార్యాలయాలను సందర్శించి బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ మాలోతు



కవిత, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ విజయభారతి, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా, ఎస్టీ కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, మహిళా కమిషన్ అధికారులను కలిసి బాధితుల కు అన్యాయం జరుగకుండా, నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు.భూములు ఇవ్వడానికి తాము సిద్ధంగా లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆయన సోదరులు పోలీసుల చేత భయపెట్టిస్తున్నారని, మగవాళ్లను అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేసి జైళ్లో పడేశారని, బిక్కుబిక్కుమంటూ కాలం



గడుపుతున్నామని గిరిజనులైన బాధిత మహిళా రైతులు ఆ యా జాతీయ కమిషన్స్ దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి,మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ కుమార్, హరిప్రియ హరిసింగ్ నాయక్, పార్టీ ప్రముఖులు తుల ఉమ, రాంచందర్ నాయక్, రూప్ సింగ్ తదితరులు ఉన్నారు.

# లగచర్ల గిరిజనులపై ప్రభుత్వ దమనకాండను వెంటనే ఆపాలి

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

లగచెర్ల గిరిజనులపై ప్రభుత్వ దమనకాండని వెంటనే ఆపాలని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ గ్రైన్ మార్కెట్ యందు నిరసన కార్యక్రమాన్ని త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం త్రీ టౌన్ అధ్యక్షుడు డోంగ్రోత్ శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బుద్వాల మండలం లంగచెర్లలో ఫార్మా కంపెనీ పేరుతో గిరిజన రైతుల భూములను బలవంత సేకరించటం చాలా దుర్మార్గ చర్య



అని అమాయకపు గిరిజనులను మోసం చేస్తూ భూములు ఇవ్వకుంటే అక్రమ కేసులు పెట్టి లాటి చార్జి చేసి గిరిజనులను చిత్ర హింసలకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు అదేవిధంగా సర్వే పేరుతో వెళ్లిన కలెక్టర్ మరియు అధికారులు పై దాడి చేసిన వారిపై ఎంక్వయిరీ విచారణ చేసి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని గిరిజన అమాయకపు గిరిజనులపై దాడి ఆపాలని అదేవిధంగా సంఘం నాయకులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారని గిరిజనులపై దాడి చేసిన వారిపై ఎంక్వైరీ కమిటీ వేసి చట్టం ప్రకార చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అక్రమ అరెస్టులను ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం త్రీ టౌన్ కార్యదర్శి డోన్ వాన్ బిక్షం, నాయకులు లకావత్ బాలు నాయక్, ఆంగోత్ లచ్చు నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు